క్లుప్తంగా

యుద్ధభేరి సభను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నవంబర్ 5న జరిగే మాదిగ యుద్ధభేరి సభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు చిలకమారి గణేష్‌మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడారు. సమావేశంలో మాదిగ మహిళా జిల్లా అధ్యక్షురాలు సుగుణ, సిలువేరు జంగమ్మ, సిరిపంగ నరసింహ, కాశపాక ఎల్లయ్య, పల్లెర్ల స్వామి, ప్రభాకర్, పోచయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ



భూమి పూజ చేస్తున్న ముదిరాజ్‌లు

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో పెద్దమ్మతల్లి దేవాలయ నిర్మాణానికి ఆదివారం భూమి పూజ చేశారు. అనంతరం ఆలయ నిర్మాణ కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ కర్రె రమేష్, నిమ్మల మధు, కర్రె మల్లేశం, కర్రె వెంకటయ్య, సత్తయ్య, రాములు, భిక్షం, నర్సింహ, బుట్టి వెంకటేశం, మోర గోపాలు, రవి, భిక్షమయ్య, సతీష్ పాల్గొన్నారు.

మాదిగల అలయ్ బలయ్‌ని విజయవంతం చేయాలి



సమావేశంలో పాల్గొన్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి : నవంబర్ 12న నిర్వహించనున్న మాదిగల అలయ్ బలయ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అలయ్ బలయ్ నిర్వహణ కన్వీనర్ ఏర్పుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని వినోబాభావే మందిరంలో కొమ్ము లక్ష్మణ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో అలయ్ బలయ్ నిర్వహణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. కన్వీనర్‌గా ఏర్పుల శ్రీనివాస్, కోకన్వీనర్లుగా కొండమడుగు ఎల్లస్వామి, పోతగల్ల శ్రీనివాస్, తప్పెట అంజనేయులు, కుక్క కృష్ణ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో వ్యవస్థాపకులు కరగల్ల కుమార్, ఎర్ర భిక్షపతి, కుక్క బాలయ్య, ఎర్ర శంకర్, కుక్క కుమార్, ఎడ్ల లింగస్వామి, నాయకులు వడ్డేపల్లి యాదగిరి, చెరుకు నర్సింహ, కొమ్ము జగన్, ఊషయ్య, చెరుకు నరేశ్, బొడ్డు యాదయ్య, బొడ్డు కిషన్, బాలేందర్, కుక్క దానయ్య, కొమ్ము వెంకటేశం, ఓరుగంటి శ్రీనివాస్, దుబ్బాక పోషయ్య, కె. మల్లేశ్, కొండమడుగు భీమయ్య, మీసాల శ్రీనివాస్, కొమ్ము రవి, పెద్దల సుధాకర్, పోతగల్ల మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఆర్‌ఆర్ బాధితుల నిరసన



ప్రచారాన్ని అడ్డుకుంటున్న ఆర్‌ఆర్‌ఆర్ బాధితులు

భువనగిరి క్రైం : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ మున్సిపాలిటీ పరిధిలోని రాయగిరిలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కూతురు మన్విత, మున్సిపల్ చైర్మన్ ఏనబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్యను ఆర్‌ఆర్‌ఆర్ బాధితులు అడ్డుకున్నారు. 'గో బ్యాక్ గో బ్యాక్' అంటూ నినాదాలు చేశారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆర్‌ఆర్‌ఆర్ బాధితులను పట్టించుకోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు విద్యార్థుల ఎంపిక



జెట్ట ఆరాధ్య



శ్రీజ

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని సరస్వతి విద్యాలయంలో చదువుతున్న మండలంలోని రాయిపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులు జెట్ట ఆరాధ్య, శ్రీజ రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 28న పాఠశాలల క్రీడల సమాఖ్య యాదాద్రిభువనగిరి జిల్లా ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి పాఠశాలల జూడో పోటీల్లో 32 కేజీల విభాగంలో పాల్గొని ప్రతిభ చాటారు. నవంబర్1న హన్మకొండలో జరగనున్న జూడో పోటీల్లో విద్యార్థులు పాల్గొననున్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని కండర కణిత వ్యాధి బాధితులకు ఆదివారం బిక్కుమండ్ల సుధీర్, అత్తిలి వినయ్‌కుమార్‌లు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కత్తుల బాలకృష్ణ, శివ, రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మిగిలింది ఒక్క రోజే

- ఓటరు నమోదుకు నేటితో గడువు పూర్తి
- ఇంటింటికి వెళ్లి అర్హులతో దరఖాస్తు చేయిస్తున్న బీఎల్‌ఓలు



భువనగిరిటౌన్ : ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఒక్క రోజు మాత్రమే మిగిలి ఉంది. 18 ఏళ్లు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవడానికి కేంద్ర ఎన్నికల సంఘం ఈనెల 30 తేదీ వరకు మరో అవకాశం కల్పించింది. అలాగే ఇప్పటికే ఓటరుగా నమోదై ఉన్నవారు ఓటు బదిలీ చేసుకునేందుకు కూడా వెసులుబాటు కల్పించింది. కొత్తగా ఓటు నమోదు చేసుకుంటే నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేసుందుకు అవకాశం దక్కనుంది. అర్హత కలిగిన వారంతా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎన్నికల అధికారులు కోరుతున్నారు. క్షేత్ర స్థాయి సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితాలో పేర్లు ఉన్నాయా? లేదా పరిశీలిస్తున్నారు. అర్హత కలిగి ఓటు లేకపోతే వెంటనే ఫారం-6 ఇచ్చి దరఖాస్తు చేయిస్తున్నారు. అదే విధంగా ఓటు బదిలీ చేసుకోవాలనుకున్న వారికి ఫారం-8 ద్వారా అవకాశం కల్పిస్తున్నారు.

జిల్లాలో ఓటర్లు ఇలా..

జిల్లాలో మొత్తం 4,39,100 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో భువనగిరి నియోజకవర్గంలో 2,11,362, ఆలేరు నియోజకవర్గంలో 2,27,738 మంది ఓటర్లు ఉన్నారు. ఎన్నికల నాటికి వీరి సంఖ్య పెరిగే అవకాశం లేకపోలేదు.

ఓటు తొలిగిస్తే ఏం చేయాలి?

ఇప్పటికే ఓటరుగా నమోదై ఉన్న వారు కొందరు ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్నారు. ఏదైనా కారణాలతో వారి ఓట్లు తొలగించి ఉంటే తమ ఓటరు గుర్తింపు కార్డు చూపించి ప్రస్తుతం ఉంటున్న నియోజకవర్గంలో నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. ఇందుకు ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.

సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

వలిగొండ : సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక రేణుకాఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఎంతో అభివృద్ధి చేశారన్నారు. గత ప్రభుత్వాలు పేదలను పట్టించుకోలేదని, ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. మండలకేంద్రంలోని బుడిగ జంగాల కాలనీకి చెందిన యువకులు వివిధ పార్టీల నుంచి ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కాగా బీసీ కాలనీలో పలువురు మహిళలు, యువకులు బీసీ బంధు, గృహలక్ష్మి పథకానికి బీఆర్‌ఎస్ కార్యకర్తలనే ఎంపిక చేశారని ఎమ్మెల్యేను నిలదీశారు.



వలిగొండ : మహిళా ఓటరుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

ఈ కార్యక్రమంలో పైళ్ల రాజవర్ధన్ రెడ్డి,చిట్టెడి జనార్దన్ రెడ్డి, గుర్రం లక్ష్మ రెడ్డి, సురకంటి వెంకట్ రెడ్డి, కేసిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, గూడూరు శివశాంత్ రెడ్డి, గూడూరు శ్రీధర్ రెడ్డి, పలుసం రమేష్, తుమ్మల వెంకట్ రెడ్డి,ఎలిమినేటి జాంగా రెడ్డి,కీసర్ల సతి రెడ్డి,ఎమ్మె లింగ స్వామి,ఐటిపాముల సత్యనారాయణ, రమేష్, భిక్షపతి, వెంకన్న పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని పలు గ్రామాల్లో పైళ్ల శేకర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆదివారం బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఆ పార్టీ మండల అధ్యక్షుడు జనగాం పాండు, సింగిల్ విండో మాజీ చైర్మన్ బల్గురి మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేశపట్నం రమేష్, ర్యాకల శ్రీనివాస్, ఆంకర్ల మురళి, జడల యశీల్ గౌడ్, చిన్నం పాండు, జమ్ముల రమేష్, కిష్టయ్య, కొండల్ రెడ్డి, కంకల మహేష్, మధు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ వైపే ప్రజల మొగ్గు

బీబీనగర్: బీఆర్‌ఎస్ వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారని ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి సతీమణి వనితారెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శేఖర్‌రెడ్డి మరోసారి ఘన విజయం సాధించడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి, సర్పంచ్ భాగ్యలక్ష్మి శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు శ్యామల, నాయకులు గాదె కవితారెడ్డి, మహేష్‌గౌడ్ పాల్గొన్నారు.

కేసీఆర్‌ను గద్దె దించడమే అంతిమ లక్ష్యం



ప్రచార రథానికి పూజలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



చౌటుప్పల్‌లో పూలు అమ్ముకునే మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

చౌటుప్పల్ : తాను కాంగ్రెస్ పార్టీ నుంచి బీజేపీలోకి వెళ్లినా.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరినా తన అంతిమ లక్ష్యం మాత్రం కేసీఆర్‌ను గద్దె దించడమేనని మునుగోడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామంలోని శ్రీఆంథోల్ మైసమ్మ దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రచార రథానికి సైతం పూజలు చేసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీలో గెలిచిన 12మంది ఎమ్మెల్యేలను బీఆర్‌ఎస్‌లో కలుపుకుని ప్రశ్నించే గొంతును లేకుండా చేసిన రోజే తన పోరాటం ప్రారంభమైందన్నారు. బీజేపీలో తనకు సముచిత గౌరవం, పదవులు దక్కినప్పటికీ ప్రజల కోరిక మేరకు తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరానని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, సోనియాగాంధీ రుణం తీర్చుకునేందుకు ప్రజలు ముందుకు వచ్చారన్నారు. నియంతృత్వ కేసీఆర్ పాలనకు వ్యతిరేకంగా మునుగోడు ప్రజలు తనను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపిస్తారని తనకు నమ్మకం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్, ఎంపీటీసీలు బద్దం కొండల్‌రెడ్డి, మందుల శ్రీశైలం, సర్పంచ్‌లు కొలను శ్రీనివాస్‌రెడ్డి, గుడ్డేటి యాదయ్య, నాయకులు పబ్బు రాజుగౌడ్, ఉబ్బు వెంకటయ్య, అర్థ వెంకట్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, సుర్కంటి వెంకట్‌రెడ్డి, రమేష్, శ్రీను, రావుల స్వామి, వీరమళ్ల సత్తయ్య, శామకూర యాదయ్య, రమేష్, గోశిక వినయ్, బద్రంగౌడ్ ఉన్నారు.

రాష్ట్రంలో రాబోయేది ఇందిరమ్మ రాజ్యమే

రామన్నపేట : మరో నెల రోజుల్లో రాష్ట్రంలో రాబోయేది ఇందిరమ్మ రాజ్యమేనని కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని జనంపల్లి, ఇస్కిళ్ల, ఉత్తటూరు గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్‌పార్టీ విజయం సాధిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించాలన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రూ. 2లక్షల లోపు రైతు రుణాలను మాఫీ చేస్తుందన్నారు. సాగునీటి కాలువలను పూర్తి చేయడంలో జిల్లా మంత్రి, స్థానిక ఎమ్మెల్యే విఫలమయ్యారన్నారు. తనను ప్రజలు ఆదరించి గెలిపిస్తే సేవకుడిగా పని చేస్తానన్నారు. ధర్మారెడ్డిపల్లి, ఎర్ర కాలువను పూర్తిచేసి రైతుల కాళ్లు కడుగుతానని హామీ ఇచ్చారు.

కాంగ్రెస్‌లో చేరిక

మార్కెట్‌కమిటీ మాజీవైస్‌చైర్మెన్ కన్నెబోయిన అయిలయ్య, మాజీసర్పంచ్‌లు రాపోలు శివరంజనీ, గెగ్గెలపల్లి యాదిరెడ్డి, జెట్టి బాలమల్లయ్య, గెగ్గెలపల్లి నరేందర్‌రెడ్డిలతో పాటు పలువురు వీరేశం సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, జినుకల ప్రభాకర్, పూస బాలకిషన్, పున్న రమేష్, గ్రామశాఖల అధ్యక్షులు చలమల్ల లింగారెడ్డి, మాసంపల్లి వెంకన్న, పోతుల మత్స్యగిరి, నాయకులు పూస బాలకిషన్, బత్తుల క్రిష్ణగౌడ్, మంచిరాజు శరత్‌చందర్, ఎండీ రెహాన్, గోదాసు పృధ్వీరాజ్, మిర్యాల మల్లేశం, గాదె పారిజాత, బొంత మల్లేశం, సంగిశెట్టి సుదర్శన్, బండ అంజిరెడ్డి. పల్లపు రాములు, రేఖ సైదులు, కోళ్ల రామకృష్ణ, వెంకటేశ్వర్‌రావు, రామచంద్రారెడ్డి, హరిప్రసాద్, కొమ్ము శేఖర్ పాల్గొన్నారు.



ఓటర్లకు నమస్కరిస్తున్న వేముల వీరేశం

అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్సే

మోత్కూరు : రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆ పార్టీ జిల్లా నాయకుడు పైళ్ల సోమిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ముశిపట్ల, పాలడుగు గ్రామాలకు చెందిన పలువురు బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం సోమిరెడ్డి మాట్లాడుతూ.. తుంగతుర్తిలో కాంగ్రెస్ గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో సింగిల్ విండో డైరెక్టర్ బుశిపాక సుజాతసైదులు, బుశిపాక రేణుకరాజు, ఆంజనేయులు, బుగ్గరాములు, నర్సయ్య, అశోక్, జయమ్మ, సరిత, కొంపెల్లి రోశయ్య, శివరాత్రి పాపయ్య, ఎడ్ల చంద్రయ్య, మల్లయ్య, పక్కీరు ఉన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు మరిపల్లి యాదయ్య, పైళ్ల విజయ, అంతటి నర్సయ్య, ఉప సర్పంచ్ ఎడ్ల భగవంత్, వెంకటయ్య, మాజీ సర్పంచ్ తండ సత్తయ్య, కొల్లు చిన్నరమేష్, బుషిపాక శ్రీను, రమేష్, శివశంకర్, వీరయ్య పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని జనగాం, నాగవారిగూడెం గ్రామాలకు చెందిన పలువురు నాయకులు ఆదివారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో బీఎస్పీ మండల అధ్యక్షుడు, జనగాం ఉపసర్పంచ్ వంగూరి శ్రీశైలం, బీఎస్పీ గ్రామ అధ్యక్షుడు గడ్డం రమేష్, నర్సింహ, రాజు, జయంత్, జంగయ్య ఉన్నారు.

కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి

భువనగిరిటౌన్ : కాంగ్రెస్ గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు నగేష్ రావు అన్నారు. ఆదివారం నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు అండం సంజీవ రెడ్డి, ప్రమోద్‌కుమార్, మల్లారెడ్డి, నితీన్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరికి ఐటీ పరిశ్రమ తీసుకొస్తా

భువనగిరి రూరల్ : ఎన్నికల్లో గెలిపిస్తే భువనగిరికి ఐటీ పరిశ్రమ తీసుకొస్తానని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి అన్నారు. మండలంలోని తుక్కాపురం గ్రామంలో ఆదివారం బీజేపీ ఎన్నికల కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కట్టిస్తానని, మూసి ప్రక్షాళన చేసి నీటి కాలుష్యాన్ని తగ్గిస్తానన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు నల్లమాస శేఖర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగరావు, కంతం నరేష్, రత్నపురం శ్రీకాంత్, వల్లపు సతీష్, మాజీ సర్పంచ్ వెంకట్రావ్, సుభాష్, రమేష్, భాస్కర్, శంకర్, శివ, రామ్, అనిల్, దుర్గ ప్రసాద్, మధు, రాజు మోహన్, శివాజీ, కిషోర్ , కోటేష్, నవీన్, దినేష్ కుమార్ రాజశేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి భాస్కర్ పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక

భువనగిరి రూరల్ : మండలం మన్నెవారిపంపు గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆదివారం గంగాదేవి సందీప్ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట నాయకుడు గూడూరు నారాయణ రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



మాట్లాడుతున్న గూడూరు నారాయణరెడ్డి

కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ రావు, శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. పార్టీలో చేరినవారిలో కసగోని సత్యం గౌడ్, కృష్ణారెడ్డి, జాంగీర్, బాబు, శ్రీకాంత్, రాహుల్, శ్రీరాం, జగదీష్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పల్లెగూడెం గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు జంగారెడ్డి, గోపాల్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల మెటీరియల్‌ను సీజ్ చేయాలి

భూదాన్‌పోచంపల్లి : హ్యాండ్లూమ్ పార్కులో డంపింగ్ చేసిన బతుకమ్మ చీరలపై కలెక్టర్ విచారణ జరిపి ఎన్నికలు పూర్తయ్యేవరకు స్టాక్‌ను సీజ్ చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, మండల అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్ అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పరిధిలో గల పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్కును పరిశీలించి టెస్కో అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల్లో ఓటర్లకు డబ్బులు, మద్యం, కానుకలు పంచి అక్రమమార్గంలో అధికారంలోకి రావాలని చూస్తుందని విమర్శించారు. గుజరాత్, సూరత్ నుంచి బతుకమ్మ చీరలను తీసుకొచ్చి హ్యాండ్లూమ్ పార్కులో డంప్ చేసిన చీరలను ఎన్నికల్లో ప్రజలకు పంచరని గ్యారంటీ ఏమిటని ప్రశ్నించారు. పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్కులో మగ్గాలపై తయారైన వస్త్రాలను మాత్రమే ఉంచాలన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, రాజీవ్‌గాంధీ పంచాయతీ సంఘటన్ జిల్లా కన్వీనర్ రమేశ్, పడమటి భూపాల్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, గునిగంటి వెంకటేశ్, కుక్క కుమార్, సీత సుధాకర్, చేరాల సుధీర్, పాక రమేశ్, రాము, రవీందర్ పాల్గొన్నారు.



స్టాక్‌ను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఇసుక తరలించొద్దని ధర్నా



పెద్దపడిశాలలో వాగు వద్ద నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

గుండాల : మండలంలోని పెద్దపడిశాల గ్రామ బిక్కేరు వాగు నుంచి ఇసుక తరలించొద్దని డిమాండ్ చేస్తూ ఆ గ్రామస్తులు ఆదివారం బిక్కేరు వాగు వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ వాగులో ఇసుక తరలిస్తే భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లు ఎండిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు సదరు కాంట్రాక్టర్ వద్ద డబ్బులు తీసుకుని ఇసుక తరలించేందుకు సన్నాహాలు చేస్తున్నారని తెలిపారు. బిక్కేరు వాగులో ఇసుక తరలిస్తే ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. సంబంధిత అధికారులు ఇసుక తరలించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పోతరబోయిన సత్యనారాయణ, ఎం.అంజయ్య, గడ్డం అంజయ్య, ఎర్ర శేఖర్, ఎం.బాలయ్య, కె.సోమయ్య, గడ్డం సోమనర్సయ్య, ఎ.నర్సయ్య, గడ్డం స్వామి, అరవిందు, అర్జున్, సోమన్న, శ్రీకాంత్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

తుర్కపల్లి: మండలంలోని వాసాలమర్రి గ్రామంలోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల 1994–95 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. సమ్మేళనంలో బ్రహ్మచారి, మధు, రాజు, రామచంద్రం, మంజు, జయమ్మ, గీత, భాగ్యలక్ష్మి, నర్సింహులు, చంద్రం, రామక్రిష్ణ, జహంగీర్, శివశంకర్, రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

● ఆలేరులో 'గులాబీ' జోష్



సీఎం కేసీఆర్ సభలో పాట పాడుతున్న ఏపూరి సోమన్న, కళాకారుల బృందం





సభలో స్టెప్పులు వేస్తున్న మహిళలు, యువతులు, యువకులు

ఖిలాపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలి



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : భువనగిరి ఖిలాపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కుడికాల సృజన అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని మహామ్మాయికాలనీ, బీసీ కాలనీలో కుంభం అనిల్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీమ్‌లను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పట్టణ యువజన అధ్యక్షుడు సీత సుధాకర్, వార్డు అధ్యక్షుడు మెరుగు యతీనందం, కర్నాటి సుధారాణి బాలరాజు, నాయకులు మోటె రాజు, కీర్తి సంజీవ, గునిగంటి వెంకటేశ్, కుక్క కుమార్, రాము, చేరాల సుధీర్‌కుమార్, జయసూర్య, హన్మంత్, భోగ గణేశ్, కుక్క అరుణ్, నవీన్, అంబటి సాయి, వేముల శ్రీనివాస్, మహేశ్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు భారీ బందోబస్తు

యాదగిరిగుట్ట / ఆలేరురూరల్ : ఆలేరులో ఆదివారం నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. అడిషనల్ సీపీ తరుణ్ జోషి, డీసీపీ రాజేష్ చంద్ర పర్యవేక్షణలో ముగ్గురు అడిషనల్ డీసీపీలు, నలుగురు ఏసీపీలు, 16మంది సీఐలు, 31మంది ఎస్సైలు, 164 కానిస్టేబుల్స్, 135మంది హోంగార్డులు, 41మంది ఉమెన్ పోలీస్‌లు, 39మంది ఏఆర్, 115మంది ట్రాఫిక్ పోలీసులు బందోబస్తులో పాల్గొన్నారు. ఇక జాతీయ రహదారి, ఆలేరు పట్టణంలో నుంచి సభ వైపు వాహనాలను రాకుండా క్రమబద్ధీకరించారు.



బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

భువనగిరి : తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీలనే సీఎం చేస్తామని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో స్థానిక వినాయక చౌరస్తా వద్ద ప్రధాని నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షుడు దుర్గపతి లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నపు రం శ్రీశైలం, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మాయ దశరథ, పట్టణ అధ్యక్షుడు జనగాం నర్సింహచారి, నల్ల మాస వెంకటేష్, బలరాం, ఎంగిలి లక్ష్మణ్, సంతోష్, శ్రీకాంత్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న ఓబీసీ మోర్చా నాయకులు

కాంగ్రెస్‌లో చేరికలు

వలిగొండ : మండలంలోని ఆరూర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు ఆదివారం డీసీసీ ఉపాధ్యక్షుడు వాకిటి అనంత రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పోలేపాక చంద్రయ్య, పోలేపాక నరసింహ,ఫకిర, సుల్తాన్,జాని,రెబల్ నరేష్,జినకల బలారాజు, బొడ్డు వెంకటేష్, జోలం మధు, పాక నవీన్, దేశపాక ఊషయ్య, బుర్ర శ్రీశైలం, కేదారీ నరేష్, సుంకిశాల అశోక్, బుర్ర నరసింహ, సుక్క ముత్యాలు, పరమేష్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెళ్ల, రహీం ఖాన్‌పేట గ్రామాల నుంచి వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు ఆదివారం ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల అయిలయ్య సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, వైస్ ఎంపీపీ బాషబోయిన పద్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, సర్పంచ్ జన్నాయికోడె నగేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని పిల్లిగుండ్లతండాకు చెందిన పలువురు గిరిజనులు ఆదివారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజక వర్గ ఇన్‌చార్జ్ బీర్ల అయిలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో వెంకటేష్,దేవేందర్,నరేందర్, గోవింద్, నరి, సుధాకర్, జబార్ సింగ్, శ్రీను నాయక్ ఉన్నారు.

పలువురు నాయకుల అరెస్టు

యాదగిరిగుట్ట, యాదగిరిగుట్ట రూరల్, రాజాపేట, మోటకొండూర్, ఆలేరురూరల్ : ఆలేరులో ఆదివారం నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలో నిరసనలు తెలుపకుండా ముందస్తుగా పోలీసులు పలువురు నాయకులను అరెస్టు చేశారు. యాదగిరిగుట్ట పట్టణంలోని ఆటో కార్మిక సంఘం నాయకులు మన్సూర్ పాషా, నాగరాజు యాదవ్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు బేజాడి కుమార్ పాటు పలు పార్టీల నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ఆలేరును రెవిన్యూ డివిజన్ చేయాలని ఆలేరు మున్సిపాలిటీలో నిరసన వ్యక్తం చేస్తున్న డివిజన్ సాధన పోరాట కమిటీ సభ్యులను, వివిధ పార్టీలకు చెందిన నాయకులను అరెస్టు చేసి రాజపేట పోలీస్ స్టేషన్ కు తరలించారు. రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండల ం చేయాలని పొట్టిమర్రి వద్ద నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ విభాగం రాష్ట్ర కార్యదర్శి బుడిగ పెంటయ్య గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చల్లూరి చిన్న పోషయ్య, బింగి రమేష్ లతో పాటు యువజన నాయకులను అరెస్టు చేశారు. మోటకొండూర్ మండలంలోని ఇక్కుర్తి గ్రామాన్ని ఆలేరు మండలంలో కలపాలని నిరసన తెలుపుతారనే సమాచారంతో పోలీసులు ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు.



రాజాపేట : పోలీస్‌స్టేషన్‌లో నిరసన తెలుపుతున్న నాయకులు